




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
18-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 220


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# 'ఆమె'కు మళ్లీ పరాభవం

**131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం ..అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు**

- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

2లో



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ



## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు

- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
- డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్

2లో

## ఏదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

ఇప్పుడే పాదయాత్ర చేయాలని ఎందుకనో

- కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత
- ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి

ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు

- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై



## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం

- లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం
- మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ

2లో

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

ఉత్తరాది,దక్షిణాది పేరుతో విషం చిమ్ముతున్నారు

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి


## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు



2లో



## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

- హోర్మూజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన
- ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు

**టెహ్రాన్, ప్రభాత సూర్య :** ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

- కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం
- మరోమారు మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు.

2లో

# 'ఆమె'కు మళ్లీ పరాభవం

అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు.

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

హైదరాబాద్,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు.

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు. దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు.

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది.

## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు.

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళు న్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే ధ్యేయంగా!

## రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత





**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(ప్రభాత సూర్య):** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈ జేఏసీ పిలుపులో భాగంగా...టీజీఈజేఏసీ మండల ఇంచార్జ్ బి. మమత నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా కి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తో చర్చలు జరిపిన సందర్భంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 64 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ జుబెరుద్దిన్, కట్ట పాండు, వెంకటేష్, ఎంపిఎస్ఓ , జూనియర్ అసిస్టెంట్స్ నిర్మల , ఆర్ఏ సుజాత, రేణుక ,గ్రామ పాలన అధికారులు శ్రీను, నరసింహ, రాము, బాలరాజు, పుండరీకం, పరుశరాములు రాధ, రాధ, టీఎస్యుటిఎఫ్ జిల్లా కోశాదికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యం. రామకృష్ణ రెడ్డి , గోపి ప్రబాకర్ , వంశీ కృష్ణ , బిక్షం రెడ్డి, రేగాట్టే రమాదేవి, రజిని దేవి. మధురి , రాము చలపతి రెడ్డి అనిల్ రెడ్డి, శ్రీనివాస్ నాగరాణి టీజీ ా జిల్లా నాయకులూ దాసరి జానయ్య పాల్గొన్నారు.

# తేజస్వి సూర్య తెలంగాణా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

### కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు -మహమ్మద్ రహీంషరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మహమ్మద్ రహీం షరీఫ్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చడం సరైంది కాదు.ఇది అతని అవగాహన లేని తనానికి నిదర్శనం ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ఆంధ్ర దోపిడి కి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నా రు, నీళ్లు నిధులు నియామకాల కోసం ఎంతో రక్తతర్పణ చేశారు.1969 తొలి దశ ఉద్యమంలో 369 మర వీరుల త్యాగాలు మాలి దశ ఉద్యమం లో 1200 అమరవీరుల బలి దానంతో వచ్చిన తెలంగాణను పా కిస్తాన్ తో పోల్చడం తేజస్వి సూర్య సిగ్గులేని, అవగాహన లేని తనానికి నిదర్శనం, తెలంగాణ రాష్ట్రం ఏడ ల బిజెపి వైఖరి ఇదేనా దీనిపై బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తేజస్వి సూర్య వెంటనే క్షమాపణలు చెప్పాలి ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పే దాకా తెలంగాణ ప్రజలు వదిలే ప్రసక్తి లేదని డిమాండ్ చేస్తున్నాం.మలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తో చర్చలు జరిపిన సందర్భంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 64 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ జుబెరుద్దిన్, కట్ట పాండు, వెంకటేష్, ఎంపిఎస్ఓ , జూనియర్ అసిస్టెంట్స్ నిర్మల , ఆర్ఏ సుజాత, రేణుక ,గ్రామ పాలన అధికారులు శ్రీను, నరసింహ, రాము, బాలరాజు, పుండరీకం, పరుశరాములు రాధ, రాధ, టీఎస్యుటిఎఫ్ జిల్లా కోశాదికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యం. రామకృష్ణ రెడ్డి , గోపి ప్రబాకర్ , వంశీ కృష్ణ , బిక్షం రెడ్డి, రేగాట్టే రమాదేవి, రజిని దేవి. మధురి , రాము చలపతి రెడ్డి అనిల్ రెడ్డి, శ్రీనివాస్ నాగరాణి టీజీ ా జిల్లా నాయకులూ దాసరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ పెరుగన్నం పంపిణిలో ఎస్పీ పవార్



**మిర్యాలగూడ ఏప్రిల్ 17:- (ప్రభాత సూర్య)** మిర్యాలగూడ పట్టణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం 4వ రోజు శుక్రవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు, రైతులకు ఉపశమనం కోసం రోజు దాదాపు 3 వేల మందికి పంపిణీ జరుగుతుందన్నారు. కార్యక్రమం జూన్ 2 వరకు కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలపై

# కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తూ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం అనేది సాధారణంగా ఏర్పడినది కాదని, ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం మరియు అమరుల త్యాగాల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. అలాంటి చరిత్రను అవమానించడం అనేది తెలంగాణ ప్రజల గౌరవాన్ని అవమానించడం వంటిదేనని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మియాపూర్ కాంగ్రెస్ నాయకులు,యువనేత యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. “తెలంగాణ ఆత్మగౌరవం పై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. మా రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాల్సిందే” అని హెచ్చరించారు.అలాగే, తెలంగాణ సాధనకు దారితీసిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ సేవలను గుర్తు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే పార్టీ ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రేవా డాన్స్ అకాడమీ గురువర్యులు శ్రీమతి ప్రోటిటీ ముఖ్రేర్జి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. సరస్వతి వందన, గణేశా పంచరత్న, అంబాష్టకం, శ్లోకాంజలి, పుష్పాంజలి, మీనాకు పంచరత్న,భో శంభో, దేవి కౌత్వం అంశాలను మిహిర, శైవి, పర్ణిక, శ్రీష్టి, ఆయుషి, అమైరా, దుర్గాశ్రీ, విన్మయి , రిహన్సి, కోయిల్ , సమైరా, సెజ్ల, విభా, వీర, రిందా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# దేశ ప్రజల ఆవేదన 18న హైదరాబాద్ ఇందిరా పార్క్ యూత్ కాంగ్రెస్ మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ



**మిర్యాలగూడ ఏప్రిల్ 17:- (ప్రభాత సూర్య):** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జి కొర్ర రామ్ సింగ్ నాయక్ ల సూచనల మేరకు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్లను శు క్రవారం ఆవిష్కరించారు.ట్రంప్‌తో ప్రధాని మోడీ రాజీపడ్డారు అనే అంశంపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మద్దతుతో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, డీసీసీ జనరల్ సెక్రటరి చిలుకూరి బాలకృష్ణ సమక్షంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ మహా ధర్నా పోస్టర్‌లను ఆవిష్కరించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ యువతకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా అంతర్జాతీయ సంబంధాలలో ఎదురవుతున్న పరిస్థితులపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ యువత పెద్ద సంఖ్యలో ఏప్రిల్ 18న జరిగే మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.తెలంగాణ యూత్ కాంగ్రెస్ పిలుపుకు స్పందించి, యువత విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాద రహిత జిల్లాగా తీర్చాలి





మిర్యాలగూడ, ఏప్రిల్ 17:- (ప్రభాత సూర్య): ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాద రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ కోరారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శు క్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎఆర్సి గార్డెన్స్ నిర్వహించిన అర్రైవ్ - అలీవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్స్, లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగం ప్రమాదకరమని, కుటుంబం, పిల్లలను దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని కోరారు. అదేవిధంగా హెల్మెట్లు ధరించడం శ్రేయస్కరమని ఆయన అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే మనకు మంచి జరుగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నిబంధనలు పాటిస్తామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ను మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బి.వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గోళ్ళ రామశేఖర్, కోశాధికారి గ రాము, బోకేలను అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, డీఎస్పీ కె.రాజశేఖర్రాజు, ఇన్స్పెక్టర్లు ఎం.నాగభూషణరావు, జె.సోమ నరసయ్య, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపెటింటెండెంట్ డాక్టర్ రంగయ్య నాయక్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైస్ మిల్లర్లు ఉన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, ఏప్రిల్ 17,ప్రభాత సూర్య :** తిరుమల శ్రీవారిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆర్థిక అభ్యున్నతి సాధించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు సీనియర్ నాయకులు విజయ్ కుమార్, అశోక్, చంద్రశేఖర్, ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు.

## డ్రైవర్లకు (సీ పి ర్ పై) అవగాహనా సదస్సు ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 17)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండల కింద్రం లోని మాడుగుల పల్లి గ్రామపంచాయతీ కార్యలయంలో అరైవ్ - అలైవు లో భాగంగా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లకు( సీ పి ర్ ) ముఖ్య ఉద్దేశాలు గురించి మాడుగులపల్లి మండల వైద్యాధికారి డా" ఫిరోస్ మాట్లాడుతూ తమ వాహనాల్లో వెళ్తున్న ప్రయాణికులకు హార్ట్ ఎటాక్ వచ్చినపుడు అత్యవసర పరిస్థితులలో చేయవలసిన ప్రధమ చికిత్సను గురించి అని వాహనాల డ్రైవర్లకు అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపారాదని 18సం నీడని వారికీ వాహనాలు ఇవ్వరాదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కంపల్సరీ ధరించి రోడ్లపై జరుగుతున యాక్సిడెంట్ ను నిర్ములిచాలని డ్రైవర్ల చెత్త ప్రతిజ్ఞ చెయిచ్చారు . ఈ కార్యక్రమంలో పోలీసులు ఆశ వర్కర్లు ఆటో లారీ డ్రైవర్లు హాజరైనారు

## నీటి సమస్య లేకుండా చూస్తాం : సర్పంచ్ రమాదేవి



**మునుగోడు ఏప్రిల్ 17(ప్రభాత సూర్య)::** గ్రామంలో నీటి సమస్య లేకుండా ఉండడమే ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన సర్పంచ్ రమాదేవి వెంటనే నీటి సమస్యను తీర్చేందుకు చర్యలు చేపట్టారు..శుక్రవారం రోజు 13,10,09 వ వార్డులో నీరు అందించేందుకు కొత్త మోటారు పిట్ చేయించారు..దీంతో గ్రామ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు..సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రధానంగా గ్రామంలో నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.వార్డు సభ్యులు పందుల గంగాధర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతిభా ప్రదర్శన వేదికగా 'సాధన-2026'

**పటాన్చెరు, ఏప్రిల్ 17,ప్రభాత సూర్య :** లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే 'సాధన-2026'ను శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యుమాని టీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సులలో చేరిన విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా, విద్యార్థులు తమ అభ్యాసాన్ని, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూచిపూడి, భరతనాట్యం, థియేటర్ ఆర్ట్స్ విభాగాల నుంచి పాల్గొన్నవారు తమ అకడమిక్ మూల్యాంకనంలో భాగంగా అద్భుతమైన వేదిక ప్రదర్శనలు ఇచ్చారు. కూచిపూడి విభాగానికి డాక్టర్ వై.లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ మార్గదర్శకత్వం





వహించారు. నాటక కళల ప్రదర్శనలకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గదర్శకత్వంలో శిక్షణ ఇచ్చారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్ పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీత సహకారంతో ఈ ప్రదర్శనలు మరింత సుసంపన్నమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రతి ప్రదర్శన దాని కళాత్మక నైపుణ్యానికి, భావ గాఢతకు విస్తృత ప్రశంసలను అందుకుంది.

# భారతినగర్ అభివృద్ధి పనుల వేగవంతానికి కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

### పెండింగ్ పనుల పూర్తి, రహదారులు, కమ్యూనిటీ హాల్, క్రీడా మైదానం అభివృద్ధిపై వినతి

**పటాన్చెరు, ఏప్రిల్ 17,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈరోజు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి డివిజన్ పరిధిలో కొనసాగుతున్న మరియు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతినగర్ డివిజన్‌లో చాలా కాలంగా నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా బాంబే కాలనీ కమ్యూనిటీ హాల్‌కు తగిన ధరను నిర్ణయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ఎంఎంటీఎస్ మార్గం నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న మంచినీటి సరఫరా, మురుగునీటి సంబంధిత పనులను త్వరితంగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపాలని కూడా కోరారు.ఓల్డ్ ఎంఐజీ కాలనీలో క్రీడా మైదానం అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, టెండర్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను కాంట్రాక్టర్లు మరింత వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కూడా కోరినట్లు తెలిపారు. ఈ అంశాలన్నింటినీ సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.



## కాంబోడియా సైబర్ ముఠా గుట్టు రట్టు ...నిందితుడి అరెస్ట్

### డిజిటల్ అరెస్ట్ స్కామ్‌తో రూ.24 లక్షల మోసం...





సైబరాబాద్ ప్రభాత సూర్య : సైబరాబాద్ పరిధిలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసులో కీలక నిందితుడు గజర్ల అవినాష్ (26), జగిత్యాల జిల్లా కట్లకుంట గ్రామానికి చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్స్ డీ సీ పీ టీ. సాయి మనోహర్ వివరాల ను వెల్లడించాడు. ఉద్యోగం పేరుతో కాంబోడియాకు వెళ్లిన అతను అక్కడ సైబర్ ముఠా చేత బలవంతంగా మోసపూరిత కాల్స్ చేయించబడి, తర్వాత స్వచ్ఛందంగా మోసాల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసుల వేషం వేసుకుని బాధితులకు కాల్ చేసి కేసుల్లో ఇరికిస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఈ ముఠా, భారత్‌లో మ్యూల్ ఖాతాల ద్వారా సొమ్మును మళ్లించింది. జనవరి-ఫిబ్రవరి 2026లో సుమారు రూ. 24 లక్షలు అక్రమంగా లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుండి మొబైల్ ఫోన్, పాస్‌పోర్ట్‌తో పాటు రూ. 12 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తన పాత్రను అంగీకరించగా, ఇతర సహచరులను గుర్తించేందుకు, డబ్బు మార్గాన్ని ట్రేస్ చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలు అనుమానాస్పద కాల్స్, లింకులు, స్క్రీన్ షేరింగ్ యాప్స్, కెవైసి లేదా బ్యాంక్ పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17:-( ప్రభాత సూర్య ) :** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శప్రాయుడని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగోండి మురళి యాదవ్ లు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, దేశ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా ప్రజల కోసం విశేష కృషి చేశారన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణ అన్నారు. ఆయన సూచించిన మార్గం అన్ని వర్గాలకు ఆచరణనియమన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త మోహ్సిన్‌అలీ, రామ, భీమ్లా నాయక్, రాంబాబు, లక్ష్మణ్, పూర్ణచందర్, భరత్, అరవింద్, భూక్యనాయక్ పాల్గొన్నారు.

## గ్రామ సూచికల బోర్డులు ఏర్పాటు

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 17) ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలంలోని కల్వల పాలెం గ్రామంలో గ్రామ సూచికల బోర్డులు లేకపోవడంతో నూతనంగా గెలిచిన సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు గ్రామానికి నాలుగు వైపులా నాలుగు బోర్డులను సల్కునూరు, ఎరుకల గుట్ట, పాములపహాడ్, భీమనపల్లి బొమ్మకల్, గ్రామాల నుంచి వచ్చే వారికి కల్వల పాలెం గ్రామం సూచిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కనీసం గతంలో గ్రామ సూచికల బోర్డులు లేకపోవడంతో కొత్తవాళ్లు ఊరికి రావాలంటే నానా అవస్థలు పడవలసి వచ్చింది ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా గ్రామంలో అభివృద్ధి కోసం మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు ప్రస్తుతం గ్రామంలో వీధిలైట్ల తో పాటు




డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి వీధిలో కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తీసివేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సతీష్ గ్రామస్తులు అబ్రహం సూర్యకుమార్ క్రాంతి లక్కీ లింగయ్య దాసు పాపమ్మ,లు పాల్గొనడం జరిగింది

# సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎస్టీఓ కార్యాలయాల ముందు టీ జాక్ ధర్నా




## పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ధర్నాలో టీజాక్ నాయకులు డిమాండ్

మిర్యాలగూడ ఏప్రిల్ 17:-( ప్రభాత సూర్య): ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు స్థానిక సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఉప కోశాధికారి కార్యాలయాల ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పె న్షనర్లు పెద్ద ఎత్తున ధర్నా శుక్రవారం కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికల సాధనలో పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగులు పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టిజాక్ చైర్మన్ టీ.సైదులుగంగపుత్ర టాప్రా నాయకులు గర్దాస్ సత్యనారాయణ టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి అదేవిధంగా టిఆర్టియు, యుటీఎఫ్, టీఎన్జిఓ విశ్రాంత ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 15 లక్షల 25 వేల మంది ఉద్యోగులు 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటడ్ అధికారుల, ఉపాధ్యాయుల సంఘాల స్థాయి సమావేశం ప్రకారం కోరికల సాధనకై దశల వారి ఆందోళనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని జూన్ 2లోపు అమలు చేయాలని, ప్రభుత్వం పెండింగ్ బిల్లు కొరకు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ అవి సరిపోవడం లేదని దాన్ని రూ.13 వేల కోట్ల పెంచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే అమలు చేయాలని కొత్త ఈహెచ్ఎస్ స్కీం విధివిధానాలను వెంటనే రూపొందించి మే ఒకటిన ఉద్యోగులకు పెన్షనర్లకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్, ఎఎస్ఓ రవీందర్రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషా, టిఎన్జిఒల నాయకులు టి.సైదులుగంగపుత్ర, జానీపాషా, ఎండి. అజీముద్దీన్, యుటిఎఫ్ నాయకులు సీతారాంరెడ్డి, వివిధ సంఘాల నాయకులు రామ్ రెడ్డి మధుసూదనాచారి, పెన్షనర్స్ అసోసియేషన్ (టాప్రా)నాయకులు హేమసుందర్ గుప్తా, పి.సత్యనారాయణరావు రమణారెడ్డి, పి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## కంచనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ అశోక్ రెడ్డి



**నల్గొండ ప్రభాత సూర్య :** యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా కంచనపల్లి పిఏసిఎస్ సి సెంటర్ ను శుక్రవారం నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చెశారు. కొనుగోలు ఏర్పడుతున్న సమస్యలను సెంటర్ నిర్వహికులు కంచర్ల అనంత రెడ్డి, ఏ ఈ ఓ సునితలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలులో వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం విక్రయంలో ఎటువంటి సమస్యలు ఉన్న త్వరగా పరిష్కరించుకొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో దాన్యం సేకరించాలని నిర్వాహకులకు, మిల్లర్లకు సూచించారు. ధాన్యం కేంద్రం వద్ద వద్ద మౌలిక వసతులు మంచి నీరు రైతులకు అందుబాటులో ఉంచాలని, అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండాలని తెలిపారు. రైతులు తాలు, మట్టి, తేమ శాతం లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు దాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బంది ఉండదని రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ధాన్య సేకరణ చేస్తుందని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు.

## ఉద్యోగుల సమస్యల ప్రభుత్వం పరిష్కరించాలి



**తుర్కపల్లి ,ఏప్రిల్ 17 ప్రభాతసూర్య:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో మహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ నాటికి పిఆర్సి అమలు పరచాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమల్లోకి తెస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులను జారీ చేయాలని, సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిసి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటు పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని ,గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, తెలంగాణ రెండవ పిఆర్సిని శివశంకర్ కమిటీ నుండి తెప్పించుకుని, 51% ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని, 13 వేలకు పైగా ఉన్న ఉద్యోగుల పెన్షన్లు పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒక్కసారిగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

# డీ లిమిటేషన్ వల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదు

### పెంచిన అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు మహిళల పేరుతో మళ్లీ అగ్రకులాలకే దక్కుతాయి

### దేశవ్యాప్తంగా బీసీ కులగణన పూర్తి చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని న్యూ ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో నిరసన వ్యక్తం చేసిన

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**ప్రభాత సూర్య// మాడుగుల పల్లి( ఏప్రిల్ 17)ప్రతినిధి :** బీసీ ప్రధాని అయి ఉండి బీసీలకే మోడీ మోసం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.డీ లిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ న్యూ ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో నిరసన వ్యక్తం చేశారు.డీ లిమిటేషన్ బిల్లుతో బీసీలకు ఏమి ప్రయోజనం అని బీసీ కులగణన,బీసీ బిల్లు పెట్టకుండా బీసీలకు రాజకీయ ప్రాతీనిధ్యం ఎలా పెరుగుతుందని అన్నారు.ఇప్పటికే చట్ట సభలు (పార్లమెంట్,అసెంబ్లీ) అగ్రకులాలకు చుట్టాలుగా తయారు అయ్యాయని ఈ పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ బిల్లుతో మళ్లీ అగ్రకులాలే చట్టసభలకు పోతారు బీసీ బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తేనే ప్రయోజనం ఉంటుందని బిసి ప్రధాని నరేంద్ర మోడీ ఉన్న బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ గౌడ్ కనకాల శ్యామ్ కుర్మా గణేష్ చారి క్రాంతి కుమార్ మణి మనజరి కవిత స్వర్ణ గౌతమి అంజమ్మ కౌల్ జగన్నాథం సంధ్యారాణి హరి తిలక్ సింగు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీని తనిఖీ చేసిన ఎంపీడీవో లంకెల గీతారెడ్డి

**తుర్కపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు .గ్రామంలో మంచినీళ్ల ట్యాంకులను పరిశీలించారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోన్నాయిల రఘు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ట్యాంకు మరమ్మత్తులు చేయించాలని కోరడంతో ఎంపీడీవో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు



## పోషణ పక్వాడను సమర్థవంతంగా నిర్వహించాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 17:- (ప్రభాత సూర్య):** పోషణ పక్వాడ కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహించాలని సూపర్ వైజర్ నజీమా బేగం మొహమ్మద్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశాలతో గాంధీనగర్ సెక్టార్ సుభాష్ నగర్ అంగన్వాడీ -3లో జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లి-బిడ్డల మధ్య పరస్పర అనుబంధాన్ని పెంపొందించడం, పిల్లలలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు.తల్లి-బిడ్డల మధ్య ఆరోగ్యకర సంభాషణలు, ఆటల ద్వారా అభ్యసన పద్ధతులను ప్రదర్శించాలి. ఆహారం తినిపించే సమయంలో పిల్లలతో మాట్లాడటం, ఇంట్లో అందుబాటులో ఉన్న వస్తువులతో ఆడుకోవటాన్ని ప్రోత్సహించాలన్నారు.పిల్లల ఎదుగుదలలో తండ్రులు మరియు కుటుంబ సభ్యుల పాత్రను నొక్కి చెబుతూ కథలు చెప్పడ, భాషా అభివృద్ధి, నైణ్యాలను మెరుగుపరచడానికి పిక్చర్ కార్డులు, రైమ్స్, కథలను ఉపయోగించి సంభాషించేలా ప్రోత్సహించాలని పిల్లలు తిరిగి చెప్పేలా స్పందించేలా శిక్షకులు కృషి చేయాలని,తొలి ఆరేళ్ల వయస్సులో పిల్లల మెదడు అభివృద్ధికి అవసర, సరైన ప్రేరణ, ఆటలు, సంభాషణల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమబేగం మహమ్మద్, అంగన్వాడీ టీచర్స్ మాధవిలత, రాణి, శివలీల, రజిని, షాహీధ, అరుణ, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, ప్రీ స్కూల్ పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు

## పిఏసిఎస్ ఒప్పందం మేరకే నిర్మాణాలు

- రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందనడం అవాస్తవం.
- నేరటి కుంట ఎఫ్టీఎల్ భూమిని జాయింట్ సర్వే చేస్తాం
- హత్నూర తహసిల్దార్ : ఫర్వీన్ షేక్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్17:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని బోర్పట్ల గ్రామ సమీపంలో గల ఎపిటోరియా (తెరేనియం) పరిశ్రమకు అనుబంధంగా ఏర్పడిన తెరేనియా కంపెనీ యాజమాన్యం సర్వే నంబర్ 379లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భూమిని కబ్జా చేస్తున్నారంటూ ఆ విషయంలో రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందని వివిధ పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలు అవాస్తవమని తహసిల్దార్ ఫర్వీన్ షేక్ అన్నారు.రెవెన్యూ అధికారులు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు.ఇదివరకే టిజిఐఐసి నుండి తెరెనియం కంపెనీ నిర్మాణానికి కొంత స్థలం కేటాయించారని వారు తెలిపారు.దానికి ఆనుకొని ఖాళీగా ఉన్న మరి కొంత స్థలాన్ని పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహన కోసం గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగిందని వారన్నారు.పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ తో పాటు కంపెనీ యాజమాన్యం ఇరువురి సమక్షంలో ఏదైతే సొసైటీకి కేటాయించారనే స్థలం వద్ద 2గుంటల భూమిని సర్దుబాటు చేసుకోవడం జరిగిందని ఆమె చెప్పారు. అదే స్థలంలో తెరేనియం కంపెనీ యాజమాన్యం ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారని వారన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం ..

### మహిళా నాయకురాలు దోనేపూడి రమాదేవి..



**మియాపూర్ ప్రభాత సూర్య :** చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్,ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్, బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమె అన్నారు. పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా క్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండం గా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లు కి మద్దతు తెలపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

**సశీస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(ప్రభాత సూర్య):** రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఘనంగా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విందు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పలువురు కీలక నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ..మాజీమంత్రి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన డిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు.. పాల్గొన్న డాక్టర్ వంగపల్లి..



**ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాత సూర్య... :** తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు జిన్నారెడ్డిని ప్రజాభవన్లో కలిసి మే నెల రెండవ తేదీన త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో జరగబోయే శాంతి పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. డిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు లత , సామ ప్రశాంతి, లక్ష్మి ,శకుంతల తదితరులు . కార్యక్రమంలో పాల్గొన్న NHRACCCI NATIONAL DIRECTOR డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శాంతి పురస్కారాలకు డాక్టర్ చిన్నారెడ్డి ని ఆహ్వానించటం జరిగినది. ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అభినందనీయులని ఈ కార్యక్రమానికి అందరూ వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రొడ్యూసర్ సామ శ్రీధర్, మీసేవ నిర్వాహకుడు గ్రంథం వెంకట నాయుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త టైగర్ శకుంతల ,ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


## ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో అమావాస్య అల్పాహారము..



ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాత సూర్య: యాదాద్రి భువనగిరి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో కొలనుపాక శైవ క్షేత్రం శ్రీ సోమేశ్వర ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించి ఐవిఎఫ్ యువజన విభాగం జిల్లా నాయకుడు బచ్చు మణికంఠ తమ తండ్రి జ్ఞాపకార్థం అల్పాహార ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రమేష్ పడకండి సందీప్ ,తోట ప్రశాంత్, బెల్దే సంతోష్,మిరియాల్ ఉమామహేశ్,దిడిగం అంజయ్య,కస్తూరి అంజయ్య,వెంకటేష్,వీరయ్య, కాశెట్టి శ్రావణ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ.జాతీయ కమిటీ పిలుపుమేరకు ఇంటి ఇంటికి సిపిఐ కార్యక్రమంలో

గట్టుపల్ ప్రభాత సూర్య ఏప్రిల్. 17గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఙూ× జాతీయ కమిటీ పిలుపుమేరకు ఇంటి ఇంటికి ఙూ× కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలం వెల్మకనే గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ విరాళాలు సేకరిస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు గురజ రామచంద్రం జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి బి లాలు మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపే దుర్గయ్య మండల కార్యవర్గ సభ్యులు కందాల ముత్యం దెందే నరసింహ బలం లింగయ్య కందాల శ్రీశైలం భీమనపల్లి శివయ్య కందాల శ్రీశైలం షేక్ హుస్సేన్ తోటి కృష్ణ పాల్గొన్నారు



# మేడిపల్లిలో హై టెన్షన్

చర్చకు సిద్ధమా?

అవినీతి నీదా నాదా?

ఫార్మాసిటీ భూమిలో అసలు కథ ఏంది?









**ప్రభాత సూర్య ఇబ్రహీంపట్నం : ఏప్రిల్ 17:** మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని మేడిపల్లి (ఫార్మాసిటీ భూముల) విషయంలో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. ఫార్మసిటీ భూముల విషయంలో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్యే రంగారెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు మేడిపల్లి కి వచ్చి విషయాన్ని తేల్చుకుంటానని ప్రకటించగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున సభ ఏర్పాటు చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి పరిస్థితి ఉధృతంగా మారడంతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి సభ కోసం ఏర్పాటుచేసిన టెంట్లు కుర్చీలు తదితర సామాగ్రిని తొలగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు ఎమ్మెల్యే మేడిపల్లికి వస్తారా? అని ప్రశ్నించారు మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఫార్మసిటీ భూముల అంశం ఎటువైపు మలుపు తిరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది. యాచారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగా రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో హోరెత్తించారు పోలీసులు అప్రమత్తమై ఏలాంటి సంఘటనలు జరగకుండా అందరిని అదుపు చేసి స్టేషన్ కి తరలించారు. ఎప్పుడూ ఏం జరుగుతుందోనని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు ఎవరు అవినీతికి పాల్పడ్డారు ప్రజలకు తెలియాలని పలువురు కోరుకుంటున్నారు. మేడిపల్లిలో రాజకీయ ఉద్రిక్తత శిఖరానికి... ఇరు పార్టీల నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు! యాచారం మండలం మేడిపల్లిలో టెన్షన్... కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు! రంగారెడ్డి జిల్లాలో హై డ్రామా... మేడిపల్లిలో ఇరు పార్టీల నేతల అరెస్టులు! మేడిపల్లిలో హీట్ పెరిగింది... కాంగ్రెస్--బిఆర్ఎస్ నాయకుల అరెస్టు, పరిస్థితి ఉద్రిక్తం! రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ఇరు పార్టీలకు చెందిన పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

## పటాన్‌చెరు మార్కెట్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లో కుటుంబంతో నివాసం ఉండే యువకుడు.

**పటాన్‌చెరు, ఏప్రిల్ 17, ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని మార్కెట్ పరిధిలోని ఒక అపార్ట్‌మెంట్‌లో అద్దెకు నివసిస్తున్న యువకుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. దూది రాజమౌళి కుమారుడు మృతుడు దూది భార్గవ్ (నానీ)గా గుర్తించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సమాచారం మేరకు, దూది భార్గవ్ తన తల్లీ తండ్రి మరియు నాన్నమ్మ అన్న తో కలిసి పటాన్‌చెరు మార్కెట్ ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో అద్దెకు నివసిస్తూ ఉండేవారు. ఉద్యోగ అవసరాల నిమిత్తం చిలుకూరు సమీపంలోని గ్రామంలో 5,6మంది మిత్రుల తో గదిని అద్దెకు తీసుకుని అక్కడ ఉండేవాడని తెలిసింది. అయితే, స్నేహితులు ఇంట్లో లేని సమయంలో అతడు గదిలో ఉరివేసుకున్నట్లు సమాచారం. పక్కనే



నివసిస్తున్న వారు అనుమానాస్పద పరిస్థితిని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి మృతికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు. వ్యక్తిగత, ఉద్యోగ సంబంధిత సమస్యల కోణంలోనూ విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. యువకుడి మృతి వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు ఆసుపత్రి వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. ప్రాంతంలో ఈ ఘటన తీవ్ర విషాద వాతావరణాన్ని సృష్టించింది.

# ప్రజాస్వామ్యబద్ధంగా నారీ శక్తి వందన్ చట్టం తేవాలి..

**ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాత సూర్య:** నిర్ణయాధికార సభలలో సమభాగస్వామ్యం కోసం మహిళలు ఎప్పటినుండో పోరాడుతున్నారని కానీ, పార్లమెంటు లో వివిధ పాలక వర్గ పార్టీలు అనేక సందర్భాలలో అడ్డుకుంటూ వస్తున్నాయని,పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును తొలిసారిగా ప్రవేశపెట్టినప్పటి నుండి గత 30 ఏళ్లుగా మహిళలు సుదీర్ఘమైన పోరాటం నిర్వహిస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) జాతీయ కన్వీనర్ జి. ఝాన్సీ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత ఆరోపించారు. గురువారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఝాన్సీ, సీత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం దేశ వ్యాప్తంగా నిరసనలు, పార్లమెంట్ ముందు ధర్నాల తో పాటుగా కోర్టుల ద్వారా కూడా ఇంతగా పోరాడిన మహిళా సంఘాలను,రాజకీయ పార్టీల్ని ,పౌర సమూహాలను ఏమాత్రం సంప్రదించకుండానే ఆమోదించడం అనేది ప్రజాస్వామ్య విరుద్ధమైనదని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి నిర్ణయాధికార సంస్థల్లో మహిళ రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తెస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందడం కోసం ప్రయత్నిస్తుందని,2025 సెప్టెంబర్ లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడించకుండానే నారీశక్తి వందన బిల్లుని ఆమోదించిందని, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును తీసుకురావడానికి మరోసారి పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. ఎన్నికల మధ్య ప్రాముఖ్యత కలిగిన చట్టాన్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో చర్చించడం



ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమైనదని,మహిళా రిజర్వేషన్లు ఆలస్యం చేసి షరతులను విధిస్తూ మహిళా రాజకీయ ప్రాతినిధ్యాన్ని నీరుగార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. పథకం ప్రకారం ఆలస్యం చేసే చర్యలను వ్యతిరేకిస్తున్నామని అందుకే 2023 బిల్లులోని జనాభా లెక్కలు మరియు డీలిమిటేషన్ షరతులను తొలగించి గతంలో ఆమోదించిన మహిళ రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మహిళా రిజర్వేషన్ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని,మహిళా రిజర్వేషన్ జనాభా లెక్కల తోనూ, డీలిమిటేషన్ తోనూ ముడి పెట్టడం సరికాదని,మహిళ రిజర్వేషన్ అనేది ఒక ప్రత్యేక అంశంగా పరిగణిస్తూ ఇతర అంశాల నుండి వేరుగా చూడాలని మహిళా సంఘాలతో, రాజకీయ పార్టీలతో, పౌర సమూహాలతో సంబంధిత వర్గాలన్నిటితో కూడా సరైన సంప్రదింపులు జరపాలని ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ జరపకుండా తొందరపాటుతో ఎన్నికల్లో ప్రయోజనం పొందే ఉద్దేశంతో ఆమోదించే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పీ ఓ డబ్ల్యూ తో పాటు,ఇదే అభిప్రాయాన్ని ప్రగతిశీలమహిళా సంఘటన్(పీ ఎం ఎస్,డిల్లీ),ఇ-స్త్రీ జాగృతి మంచ్(ఐ జె ఎం) లు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.



## ట్రాన్స్ జెండర్ కస్తూరి పై కఠిన చర్యలు తీసుకోవాలి.. అంబికా డిమాండ్

**ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రభాత సూర్య) :** ఆలేరు నియోజకవర్గ కేంద్రం గుట్ట మండలానికి చెందిన ట్రాన్స్ జెండర్ కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలేరు మండలానికి చెందిన ట్రాన్స్ జెండర్ అంబిక డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ కుటుంబంపై ఒక మహిళ తరచూ దాడులు, బెదిరింపులకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం, సంబంధిత మహిళ "నాకు పొలిటికల్ పవర్ ఉంది, నేను ఆర్మీ/పోలీస్‌కు చెందినవాణ్ని" అంటూ బూతు పదాలతో వేధింపులకు గురిచేస్తూ ప్రాణహాని కలిగించేలా బెదిరింపులు చేస్తోందని తెలిపారు. రాత్రి వేళల్లో ఇంటి వద్దకు వచ్చి బయటకు రావాలని బెదిరించడం, రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి భయపెట్టడం తరచూ జరుగుతోందన్నారు. అలాగే ఒక సందర్భంలో ఉదయం సమయంలో ఇంట్లోకి ప్రవేశించి జుట్టు పట్టుకుని కొట్టడం, కాలితో తన్నడం వంటి దాడులకు పాల్పడిందని ఆరోపించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులను (గూండాలను) పంపించి విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తోందని తెలిపారు. ఈ ఘటనల్లో పిల్లలు కూడా గాయపడినట్లు, ఇందుకు సంబంధించిన మెడికల్ రిపోర్టులు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయమై ఆలేరు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. తమకు ప్రాణహాని ఉందని, వెంటనే రక్షణ కల్పించి సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు అధికారులను కోరారు.

## తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి - బుగ్గ నవీన్, కాంగ్రెస్ నాయకులు..



**ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాత సూర్య.:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజానీకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు అవుతున్న బీజేపీ తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తూ, ఎప్పటికప్పుడు హేళన చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజన అంశం భారత్, పాకిస్థాన్ తో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని, 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే అమరవీరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన సోనియా గాంధీ గారి నాయకత్వంలోని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పార్లమెంట్ సాక్షిగా అమరవీరుల త్యాగాలను హేళన చేస్తూ, సబ్బండవర్గాల తెలంగాణ ప్రజలను అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరుమీదపకపోగా కొందరు సమర్థించం తెలంగాణ పట్ల వారికి ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుంది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు బీజేపీలో ఎంపీలు అయినంత మాత్రాన అమరుల త్యాగాలను మరిచారా అని ప్రశ్నించారు. తేజస్వి సూర్య మరియు బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తేజస్వి సూర్యను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి :ఆందోజు శంకరాచారి




**నల్గొండ ప్రభాత సూర్య :** పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజానీకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు అవుతున్న బీజేపీ తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తూ, ఎప్పటికప్పుడు హేళన చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజన అంశం భారత్, పాకిస్థాన్ తో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కెసిఆర్ నాయకత్వంలో విద్యార్థులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని, 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే అమరవీరుల త్యాగాలను గుర్తించి పార్లమెంట్ సాక్షిగా అమరవీరుల త్యాగాలను హేళన చేస్తూ, సబ్బండవర్గాల తెలంగాణ ప్రజలను అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరుమీదపకపోగా కొందరు సమర్థించం తెలంగాణ పట్ల వారికి ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుంది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు బీజేపీలో ఎంపీలు అయినంత మాత్రాన అమరుల త్యాగాలను మరిచారా అని ప్రశ్నించారు. తేజస్వి సూర్య మరియు బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తేజస్వి సూర్యను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం: టి. ఎమ్మార్పీఎస్





రాష్ట్ర అధ్యక్షులు. వంగపల్లి శ్రీనివాస్

**ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రభాత సూర్య) :** మాదిగల జనాభాను తగ్గించి చూపిస్తే ప్రభుత్వాలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఆది జాంబవ మఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న కుల గణనపై మాదిగ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పెంపు దిశగా చర్యలు చేపడుతుండగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణనలో మాదిగల జనాభాను ఉద్దేశపూర్వకంగా తక్కువగా చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రాథమిక గణాంకాల్లో మాదిగల జనాభా సుమారు 36 లక్షలుగా చూపడాన్ని ఖండిస్తూ, వాస్తవానికి తమ జనాభా దీనికంటే ఎక్కువగా ఉందన్నారు. తప్పుడు లెక్కలు చూపడం వల్ల భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపులో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నప్పటికీ, మాదిగల విషయంలో మాత్రం అన్యాయం జరుగుతోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే కుల గణన వివరాలను జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో పారదర్శకంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తే లోపాలు ఉంటే ప్రజలు స్వయంగా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఉదాహరణగా చూపుతూ, ఆ డేటాను కూడా బయటపెట్టాలని కోరారు. ప్రస్తుత గణనపై నమ్మకం లేదని, అవసరమైతే మళ్లీ కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇక రాజకీయంగా కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో మాదిగలకు న్యాయం జరగలేదని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సబ్సిడీలలో కోతలు విధించడం ద్వారా దళితులకు నష్టం జరిగిందని తెలిపారు. మాదిగలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని పారదర్శకంగా కుల గణన వివరాలు విడుదల చేయాలని, లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాదిగల ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, కందుల రామన్, బోడ నరేష్, రాంచర్ల సిద్దులు, సైదాపురం సురేష్, గందమల నరేష్, స్వామి, వల్దేటి రమేష్, గ్యార మల్లయ్య, గదమల నవీన్, బొంకురి సంతోష్, అంజయ్య, రవి, ఎల్లయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్.

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి..



ఆలేరు ఏప్రిల్ 17 ప్రభాత సూర్య: యాదాద్రి భువనగిరి జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు. జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు పి రాధ, తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆర్ ఉమా, టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షులు , కె శ్రీధర్, టి పి యు ఎస్ స్టేట్ కన్వీనర్ పి. ఇందుమతి, టిపియూఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పి. రవి కుమార్, తహసిల్దార్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, టి జి ఆర్ ఎస్ ఏ ముఖ్య నాయకులు లోకేందర్ రెడ్డి, సైదా సాహెబ్ ,కల్యాణ్, ప్రణయ్, మరియు గుర్రాల బాలకృష్ణ, రాష్ట్ర కోశాధికారి జిపిఓఎస్ అసోసియేషన్ కె. శ్రీనివాస్ జిపిఓఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, బి కల్పన, టిపియూఎస్ మండల కార్యదర్శి, బి. రాఘవ రెడ్డి, పి. సంతోష్ , టిపియూఎస్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ , టి పి యు ఎస్ మండల అధ్యక్షులు, మరియు జి పి ఓ ఎస్, మరియు టి జి ఆర్.ఎస్.ఏ. నాయకులు ఇస్తారీ, మల్లేష్, శ్యామలత, ఝాన్సీ, సరస్వతి, పాండు, వివేకా , అనిల్, నవీన్, భాను, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా టిఆర్పి ముందు కుసాగుతుంది: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న





**ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రభాత సూర్య):** తెలంగాణ బీసీల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) అని నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో నిర్వహించిన టిఆర్పీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయులు చాకలి ఐలమ్మ, ఒట్టే ఓబన్న, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కులగణాల లెక్కలు బయటపడుతున్నాయని, ఓసీ జనాభా శాతం తగ్గుతుండటం బీసీల ఐక్యత పెరుగుతున్న సంకేతమని అన్నారు. రాష్ట్రంలో బీసీలు 81 శాతం ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటులోనే ఉన్నారని, ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని తెలిపారు. బీసీలను రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా టిఆర్పీ ముందుకు సాగుతోందని చెప్పారు. 2029 ఎన్నికల్లో ఆలేరు గడ్డపై టిఆర్పీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసిన మల్లన్న, బీసీలు ఐక్యంగా ఆలేరు నుంచే జైత్రయాత్ర ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ మూడు పార్టీలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల రిజర్వేషన్ల విషయంలో బీసీ మహిళలకు అన్యాయం జరుగుతోందని, లక్షలాది బీసీ మహిళలు ఉన్నప్పటికీ అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. బీసీల అభివృద్ధి, రాజకీయ సాధికారత టిఆర్పీ ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. బీసీల రాజ్యం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు, జూన్ 2న పాదయాత్రలు నిర్వహించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో టీ ఆర్ పి జిల్లా అధ్యక్షులు కొణిదెల నర్సింహులు, జిల్లా మహిళా నాయకురాలు కీర్తిన, పట్టణ అధ్యక్షులు చెక్క రవి, ఉపాధ్యక్షులు కొండా పరమేశ్వర్, సంగు రాజు, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !



రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి.

# కన్నవారి ఆశల కాపలాలో... కరిగిపోతున్న కలల వెన్నెల!

**ప్రతి ఇంటా ఒక నిశ్శబ్ద యుద్ధం జరుగుతోంది. ఆ యుద్ధం సరిహద్దుల మీద కాదు, ఇంటి నట్టింట సోఫా సెట్లలో కూర్చుని కాఫీ తాగుతూ సాగే సంభాషణల మధ్య! అటు తల్లిదండ్రుల సురక్షిత భవిష్యత్తు ఆకాంక్షలు, ఇటు పిల్లల మనసు మెచ్చిన కలలు. ఈ రెండింటి మధ్య సాగే ఈ ఘర్షణలో గెలుపెవరిది? ఓటమి ఎవరిది? అన్నది పక్కన పెడితే, ఈ క్రమంలో ఎందరో చిగురుటాకుల లాంటి ప్రతిభావంతులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నారన్నది అక్షర సత్యం.**

నేను పద్ద కష్టాలు మీరు పడకూడదు.నేను చూడని ఆ గొప్ప హోదాను మీరు చూడాలి.ఈ ఒక్క మాట వెనుక ఎంతటి ప్రేమ ఉందో, అంతకంటే రెట్టింపు భారం పిల్లల భుజాల మీద పడుతోంది. అమ్మానాన్నల ఆశల భారాన్ని మోస్తూ, తమలోని సృజనాత్మకతను సజీవ దహనం చేసుకుంటున్న నేటి యువత ఆవేదనను అక్షరీకరించే ప్రయత్నమే ఈ కథనం.



హైదరాబాద్‌లోని ఒక పేరున్న ఇంజనీరింగ్ కాలేజీ. క్యాంపస్ అంతా సందడిగా ఉన్నా, వివేక్ ముఖంలో మాత్రం ఒక రకమైన నిరాసక్తత కనిపిస్తుంది. అతను మూడో సంవత్సరం చదువుతున్నాడు. కానీ, తన పుస్తకాల్లో ఫార్ములాల కంటే ఎక్కువగా పెన్సిల్ స్కెచ్‌లే కనిపిస్తాయి. తన అసలైన ప్రాణం చిత్రకళ .కానీ, అతని తండ్రి ఒక నిబద్ధత కలిగిన మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగి ఆర్ట్స్‌లో భవిష్యత్తు ఏముంది బాబూ? ఈ నాలుగు ఏళ్లు కష్టపడి ఇంజనీరింగ్ పూర్తి చేస్తే లైఫ్ సెటిల్ అయిపోతుంది అని నచ్చజెప్పారు. అది నచ్చజెప్పడమో, ఆజ్ఞాపించడమో తెలియని అమాయకత్వంలో వివేక్ తల ఊపాడు. ఇప్పుడు వివేక్ ప్రతి సెమిస్టర్ పరీక్షనూ ఏదో అప్పు తీర్చే వాడిలా రాస్తున్నాడు. అతనికి చదువు మీద శ్రద్ధ లేదు, కేవలం తండ్రి పెట్టిన పెట్టుబడికి డిగ్రీ అనే వడ్డీని తిరిగి ఇచ్చేయాలనే నిర్బంధం మాత్రమే ఉంది. ఇది కేవలం వివేక్ కథ కాదు, తెలుగు రాష్ట్రాల్లో గల్లీ గల్లీలో వినిపించే లక్షలాది మంది విద్యార్థుల మూగ రోదన.

తెలుగు సమాజంలో కెరీర్ అంటే కేవలం రెండు పట్టాలే కనిపిస్తాయి.ఒకటి స్టెతస్కోప్, రెండు ఐడీ కార్డు. ఇంజనీర్ లేదా డాక్టర్ ఈ రెండు గీతల మధ్యే ప్రపంచం ఉందనే భ్రమలో చాలా మంది తల్లిదండ్రులు ఉన్నారు. ఒక పిల్లవాడు రాష్ట్ర స్థాయి సంగీత పోటీల్లో బంగారు పతకం సాధిస్తే, అభినందించే లోపే సరే అది పక్కన పెట్టు, మరి మాథ్స్ లో ఎన్ని మార్కులు వచ్చాయి? అనే ప్రశ్న ఎదురవుతుంది. ఇక్కడ ప్రతిభ అనేది ఒక హాబీ గా మాత్రమే మిగిలిపోవాలి తప్ప, వృత్తి గా మారకూడదనే అలిఖిత నియమం ఒకటి రాజ్యమేలుతోంది.పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే తల్లిదండ్రుల తపన అభినందనీయమే. కానీ ఆ తపన ఒక్కోసారి పిల్లల స్వీయ గొంతును నులిమేసే నిశ్శబ్ద ఆయుధంగా మారుతోందా?

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) నివేదికలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం పరీక్షల ఒత్తిడి మరియు కెరీర్ పట్ల నెలకొన్న ఆందోళనలే. తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. సర్వేల ప్రకారం, పది మంది విద్యార్థులలో కనీసం ఏడుగురు తమ కెరీర్ ఎంపికలో తల్లిదండ్రుల ఒత్తిడిని తీవ్రంగా అనుభవిస్తున్నారు.పురుగుమందుల వ్యాపారం చేసే ఒక తండ్రి, తన కొడుకు అద్భుతంగా డాన్స్ చేస్తుంటే అది మగపిల్లలు చేసే పని కాదు, సాఫ్ట్‌వేర్ వైపు వెళ్ళు అని దారి మళ్ళించాడు. ఆ అబ్బాయి ఇప్పుడు లక్షల్లో జీతం తీసుకుంటున్నాడు. కానీ, ప్రతి సోమవారం ఉదయం ఆఫీసుకి వెళ్ళాలంటే అతనికి ఒక నరకంలా ఉంటుంది. జీతం అకౌంట్‌లో పడుతోంది కానీ, జీవితం అతనికి నచ్చిన రంగుల్లో లేదు. జీవితం ఒక సరళరేఖలా సాగిపోతోంది, కానీ ఆనందం మాత్రం ఆ రేఖకు ఆమడ దూరంలో ఉంది.

అయితే, ఇక్కడ నాణేనికి రెండో వైపు కూడా ఉంది. తల్లిదండ్రులందరినీ మనం దోషులుగా చూడలేం. వారు చూసిన పేదరికం, వారు అనుభవించిన కొరతలు, వారికి అందని అవకాశాలు.ఇవన్నీ వారిని భయపెడుతుంటాయి. మా పిల్లలు కూడా మా అంత కష్టపడాలా? అనే ఆందోళన నుండే ఆ ఒత్తిడి పుడుతుంది.గ్రామాల్లో ఉండి, కష్టపడి చదివి, తల్లిదండ్రుల మాట విని ఇంజనీర్లుగా స్థిరపడి.. తమ కుటుంబాలను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చిన వారు ఎందరో ఉన్నారు. కొందరికి తల్లిదండ్రుల నిర్ణయాలే దిక్సూచి అయ్యాయి. కాబట్టి, సమస్య నిర్ణయం తీసుకోవడంలో లేదు, ఆ నిర్ణయం తీసుకునే విధానం లో ఉంది. అది స్వేచ్ఛాయుతమైన సంభాషణ ద్వారా జరిగిందా లేక బలవంతంగా రుద్దబడిందా అన్నదే ముఖ్యం.

మనం ఇంకా 1990ల నాటి ఆలోచనల్లో ఉండిపోయామేమో అనిపిస్తుంది. నేటి తరం పిల్లలు డిజిటల్ యుగంలో పుట్టారు. వారికి యూట్యూబ్ ఒక ఆదాయ వనరుగా, గ్రాఫిక్ డిజైనింగ్ ఒక గ్లోబల్ మార్కెట్‌గా, పాడ్‌కాస్టింగ్ ఒక కళగా కనిపిస్తున్నాయి.గ్రాఫిక్ డిజైనింగ్ ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న రంగం.కంటెంట్ క్రియేషన్ సృజనాత్మకత ఉంటే లక్షల్లో సంపాదించే అవకాశం.డేటా సైన్స్ డ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం కోడింగ్ మాత్రమే కాదు, కొత్త తరహా ఆలోచనలకు వేదిక.ఇందులో నా పిల్లాడు టాప్ కి వెళ్ళగలడా? అని ఆలోచించే కంటే, ఇది సేఫ్ గా ఉంటుందా? అని భయపడే ధోరణిని మనం వీడాలి. భయం ఉన్న చోట ప్రతిభ వికసించదు. మనస్తత్వవేత్తల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి తను తీసుకున్న నిర్ణయం వల్ల విఫలమైతే, ఆ తప్పును సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. కానీ, తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయం వల్ల విఫలమైతే, ఆ వ్యక్తిలో తీవ్రమైన ద్విముఖ అపరాధభావన (ఐశీబఎశ్రీవ +బఅశ్రీ) ఏర్పడుతుంది. నేను కోరుకున్న జీవితాన్ని గడపలేకపోయాను, కనీసం మీరు చెప్పిన దానిలోనైనా రాణించలేకపోయాను అనే కుంగుబాటు వారిని మానసికంగా కృంగదీస్తుంది.దీనికి పరిష్కారం ఏ రాకెట్ సైన్సో కాదు కేవలం సంభాషణ (ఐఖుశ్రీశీస్త్రబవ). వినడం నేర్చుకోండి , పిల్లలు ఏం కావాలనుకుంటున్నారో ముందు వారిని చెప్పనివ్వండి.అవగాహన పెంచుకోండి ,కేవలం డాక్టర్, ఇంజనీర్ మాత్రమే కాకుండా సమాజంలో ఉన్న వేల రకాల వృత్తుల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలి.పాఠశాలల పాత్ర ,కేవలం ర్యాంకుల కోసమే కాకుండా, విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించే కెరీర్ కౌన్సెలింగ్ సెషన్స్ నిర్వహించాలి.ప్రభుత్వ బాధ్యత,మార్కుల వేట నుంచి మనిషిని తయారు చేసే విద్యా వ్యవస్థ వైపు అడుగులు వేయాలి. నువ్వు డాక్టర్ అవ్వాలి అని ఆజ్ఞాపించే కంఠం కంటే, నీకు ఏది ఇష్టం? అందులో ఎలా ఎదగాలనుకుంటున్నావు? అని అడిగే ప్రేమపూర్వక గొంతు పిల్లల జీవితాన్ని అద్భుతం గా మారుస్తుంది. తల్లిదండ్రుల నిర్ణయాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయా? అంటే దానికి అవును లేదా కాదు అని తేల్చి చెప్పలేం. అది మనం ఆ నిర్ణయాన్ని ఎలా అమలు చేస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.తల్లిదండ్రుల అనుభవం అనేది పిల్లల దారిని వెలిగించే ఒక దీపం లా ఉండాలి తప్ప, వారి దారిని అడ్డుకునే గోడ లా మారకూడదు. మార్గదర్శకత్వం అవసరమే కానీ, అది ఒక నిర్బంధంగా మారినప్పుడు ఆత్మీయత ఆవిరైపోతుంది. ఆంక్షలు లేని అభిమానం, భయం లేని విశ్వాసం ఉన్న చోట ఏ పిల్లవాడైనా అద్భుతాలు సృష్టిస్తాడు. తల్లిదండ్రులు నిర్ణయకర్తలుగా కాకుండా, మార్గదర్శకులుగా మారిన రోజున.. ప్రతి ఇంట్లోనూ వసంతం వెల్లివిరుస్తుంది. మన పిల్లల కలలను మనం గౌరవిద్దాం.వారి రెక్కలకు ఆకాశమంత అవకాశాన్ని ఇద్దాం!

**డా .సూర్యదేవర రామకృష్ణ ,**
**9490754169**

# కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది...

కాంగ్రెస్ పార్టీ అంటే సాధారణంగా ఒక అభిప్రాయం అందరికీ ఉంది. అదే అపరిమితమైన స్వేచ్ఛ ఆ పార్టీలో ఉంటుంది. ఎవరైనా తమ సొంత అభిప్రాయాలను ఏ వేదిక మీద అయినా హాయిగా చెప్పవచ్చు. అది కాంగ్రెస్ పార్టీలా ప్లస్ అదే మైనస్ కూడా. అంతర్గత ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ని మించిన పార్టీ వేరొకటి లేదు. అయితే అసంతృప్తులు అయినా అయినా పార్టీ వేదికల మీద నాలుగు గోడల మధ్యన చెబితేనే బాగుంటుంది. కానీ బాహాటం అయితే పార్టీ ప్రభుత్వం రెండూ ఇబ్బందుల్లో పడతాయని అంటున్నారు.ఈసారి బడ్జెట్ సెషన్ లో కాంగ్రెస్ కి కొంత ఇరకాటం ఏర్పడే విధంగా సన్నివేశాలు కనిపించాయి. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని అదే ఇతర ప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పెండింగులో పెడుతున్నారని వాపోయారు. అంతే కాదు ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. అంతటితో ఊరుకోలేదు, తననియోజకవర్గాలలో అభివృద్ధి పనులు సాగడం లేదని అచ్చం విపక్షం గొంతుకతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గం నిధులు ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఒక విధంగా కోమటిరెడ్డి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేశాయని అంటున్నారు ఇక శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమ కారులకు ప్రభుత్వం చేసినన్యాయం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. వారికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని రెండేళ్ళు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికిప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారని అలాగే ఉద్యమ కారులకు నెలకు పాతిక వేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారులు లేకపోతే సీఎం అయినా మంత్రులు అయినాఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు.

# టార్గెట్ హరీష్ రావు...

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మాజీ మంత్రి హరీష్ రావు చుట్టూ తిరుగుతున్నాయి. నిన్నటి వరకు కేటీఆర్, కవితలపైనే విమర్శనాస్త్రాలు సంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు తన రూటు మార్చి హరీష్ రావును టార్గెట్ చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా హరీష్ రావుపై భూకబ్జా ఆరోపణలు చేయడం, వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నేరుగా పేరు ఎత్తకపోయినా, హరీష్ రావును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపాయి. ముఖ్యంగా కన్న తండ్రిని పట్టించుకోని వారు.. ప్రజలను ఏం పట్టించుకుంటారు అనే అర్థం వచ్చేలా రేవంత్ చేసిన ఆరోపణలు హరీష్ రావును తీవ్రంగా ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి. రాజకీయాల్లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్ రావుపై ఇలాంటి వ్యక్తిగత , అవినీతి ఆరోపణలు రావడం ఆయన ఇమేజ్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం ఇప్పటికే హరీష్ అనుచరులు, ఆయనకు సంబంధించిన భూ వ్యవహారాలపై విచారణకు ఆదేశించడం ఆయనను మరింత ఒత్తిడిలోకి నెట్టింది.ఈ పరిణామాల మధ్య కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌ను ఇచ్చాయి. రేవంత్ రెడ్డి కావాలనే హరీష్ రావును ఒంటరిని చేస్తున్నారని, కేటీఆర్ మరియు కవితలతో రేవంత్ కున్న రహస్య ఒప్పందంలో భాగంగానే ఈ వ్యూహం నడుస్తోందని సంజయ్ ఆరోపించారు. అంటే, బీఆర్ఎస్ పార్టీని హరీష్ రావు చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి, కల్వకుంట్ల కుటుంబంలోని అంతర్గత విభేదాలను రేవంత్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్నది బీజేపీ వాదన. ఈ ఆరోపణల్లో నిజమెంత ఉన్నా, రేవంత్ రెడ్డి ఒక్కసారిగా హరీష్ పై పడటం వెనుక బీఆర్ఎస్ కేడర్‌ను గందరగోళానికి గురిచేసే ప్లాన్ స్పష్టంగా కనిపిస్తోంది.ప్రస్తుతానికి పరిస్థితులు హరీష్ రావుకు వ్యతిరేకంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. అటు ప్రభుత్వపరంగా విచారణలు, ఇటు రాజకీయంగా సొంత పార్టీలోనే ప్రాధాన్యత తగ్గిపోతోందన్న ప్రచారం ఆయనను ఆత్మరక్షణలో పడేశాయి. కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే హరీష్ రావుపై ఈ స్థాయిలో దాడులు జరగడం యాదృచ్ఛికం కాదని రాజకీయ పండితులు భావిస్తున్నారు. హరీష్ రావుకు ఉన్న మాస్ ఇమేజ్‌ను దెబ్బతీయడం ద్వారా బీఆర్ఎస్‌ను బలహీనపరచవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఎన్నికల సమయంలో లేదా పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సంక్షోభాలను చక్కదిద్దే హరీష్ రావు, ఇప్పుడు తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రేవంత్ రెడ్డి విసురుతున్న సవాళ్లను ఆయన ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే హరీష్ రావు తనపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, ప్రభుత్వం వద్ద ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. కానీ, అటు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇటు బీజేపీ నేతల విమర్శల మధ్య ఆయన తన పట్టును ఎలా నిలుపుకుంటారో చూడాలి.రేవంత్ రెడ్డి వర్సెస్ హరీష్ రావు పోరు రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.